# మారిక రోడ్డుకు మహర్దశ

రేగ పుణ్యగిరికి రహదారి సౌకర్యం

ఉపాధిహామీ నిధులతో రెండు రోడ్లకు శంకుస్థాపన

ఉగాది నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం





వేపాడ, ఎస్.కోట (విజయనగరం), : డోలీ కష్టాలకు తెరపడే సమయం ఆసన్నమయ్యింది. పలు గిరిజన ప్రాంతాలకు కూడా త్వరలో రహదారి సౌకర్యం కలగనుంది. జిల్లా కలెక్టర్ కృషితో పలు గిరిజన గ్రామాలకు రహదారులు వేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఫలితంగా గిరిజన విద్యార్థుల చదువులు సాఫీగా కొనసాగడానికి, తమ పంటలు, అటవీ ఉత్పత్తులను మైదానప్రాంతాలకు తరలించి గిట్టుబాటు ధర పొందేందుకు మార్గం సుగమం కానుంది. గిరిపుత్రుల ప్రయోజనాలే లక్ష్యంగా, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో శృంగవరపుకోట నియోజకవర్గంలో రూ.11 కోట్లతో రెండు రహదారుల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, విశాఖ ఎంపి మతుకుమిల్లి శ్రీభరత్, ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి, ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ పనులను ఉగాది నాటికి పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.వేపాడ మండలం కరకవలస నుంచి మారిక గ్రామానికి రూ.7 కోట్ల నిధులతో 5.6 కిలోమీటర్ల మేర బిటి రోడ్డు నిర్మాణానికి మారిక గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే కొత్త మారిక, రాయిమీద ఊరు, పాతూరు, కిందూరు, పాలివారి ఊరు, పదిళ్లవాస తదితర గిరిజన కుగ్రామాలకు రహదారి సౌకర్యం కలుగుతుంది. సుమారు 500 మంది గిరిజనులకు మేలు కలుగుతుంది. ఎస్.కోట మండలం రేగ పుణ్యగిరి, ఇతర గిరిజన గ్రామాలకు పుణ్యగిరి నుంచి రూ.4కోట్ల ఉపాధిహామీ నిధులతో 3.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి పుణ్యగిరి కొండ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయితే పలు గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కలగడమే కాకుండా, పుణ్యగిరి కొండపై ఉన్న ఆలయానికి భక్తుల రాకపోకలు సులువవుతాయి. ఈ సందర్భంగా ఎంపి శ్రీభరత్ ప్రజలనుంచి వినతిపత్రాలు తీసుకొని, వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో పిఆర్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, డ్వామా పిడి ఎస్.శారదాదేవి, వేపాడ మండల స్పెషల్ ఆఫీసర్ పిఎన్‌వి లక్ష్మీనారాయణ, జెడ్‌పిటిసి ఎస్.అప్పారావు, ఎంపిపి డి.సత్యవంతుడు, తాహసీల్దార్ రాములమ్మ, ఎంపిడిఓ సూర్యనారాయణ, ఎస్‌కోట ఎంపిపి సోమేశ్వరావు, వైస్ ఎంపిపి సుధారాణి, తాహసీల్దార్ అరుణకుమారి, ఎంపిడిఓ సతీష్, పంచాయితీరాజ్ ఇంజనీర్లు, డ్వామా ఏపిఎంలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోళ్ల రాంప్రసాద్, గొంప కృష్ణ, సన్యాశినాయుడు తదితర కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నారు శుద్ధితో వరి పంటలో





ఉల్లికోడు నివారణలి : పాచిపెంట మన్యం జిల్లా.. ప్రస్తుత రబీ సీజన్లో చాలా ఆలస్యంగా వరి నాట్లు పడుతున్నందున ఉల్లి కోడు మరియు కాండం తోలుచు పురుగులు ఆశించే అవకాశం ఉంది అని ఉల్లికోడును ఒకసారి వచ్చిన తర్వాత నివారణ చర్యలు చేపట్టినా సరే ఫలితం ఉండదని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మధుసూదన్ రావు అన్నారు. పాచిపెంట మండలం కోర్టు వలస గ్రామంలో వరి నారు మడులను పరిశీలించిన అనంతరం రైతులకు నారు శుద్ధి విధానాన్ని వివరించారు. ప్రధాన పొలంలో సుమారుగా 30 రోజులపాటు పురుగులు ఆశించకుండా ఉండాలంటే నారుమడి యాజమాన్యం తప్పనిసరి అని నారు తీసే పది రోజులు ముందు కార్బో ఫిరాన్ 3జి గుళికలు వేసుకోవాలని నారు తీసిన పిదప నారుమడి వద్దే చిన్న మడిలా తయారు చేసుకుని అడుగున తార్పాలిన్ వేసుకుని అందులో నీరు నింపి ఒక ఎకరా నారుమడికి 100 మిల్లీలీటర్ల క్లోరిపైరిఫాస్ వేసి రెండు గంటల తర్వాత తీసి నాటుకుంటే ప్రధాన పొలంలో 30 రోజుల వరకు పంటకు పురుగులు ఆశించకుండా ఉంటాయని తెలిపారు. ఉల్లి కోడు ఆశించకుండా ముందుగానే ఎకరానికి 10 కిలోల కార్బోఫిరాన్ 3జీ గుళికలను చల్లుకోవాలని సూచించారు. గ్రామ వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు తగు సూచనలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు. తో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు వినోద్ కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్రమహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన శాఖ మాత్యులు పాచిపెంట మండలంలో సుడిగాలి పర్యటన








సాలూరు నియోజకవర్గం : మన్యం జిల్లా.. పాచిపెంట మండలం సరాయివలస గెడ్డ దగ్గర రెండు కోట్లరూపాయలు వ్యయము తో వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రివర్యులు .అలాగే ఈరోజు జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు సందర్భంగా సరాయివలస గిరిజన బాలికల పాఠశాలలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి . ఈ యొక్క కార్యక్రమం లో అధికారులు, నాయకులు పిల్లలతో ప్రతిజ్ఞ చేయించిన మంత్రివర్యులు. మాట్లాడుతూ భేటీ బచావో- బేటి పడావో బాలికలను రక్షిద్దాం- బాలికలను చదివిద్దాం. అని ప్రతిజ్ఞ చేయించిన మంత్రి సంధ్యారాణి. మంత్రిగారు పిల్లలతో ముఖాముఖి మాట్లాడుతూ బోగుగోగులు అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న ఉపాధ్యాయులకు పిల్లలకు మంచి నడవడిక నేర్పించాలని, మంచి పౌరులుగా తీర్చిదిద్ది బాధ్యత మీదే అని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీరాజ్ శర్మ, శంకరరావు గారు, ఐసిడిఎస్ పిఓ అనంతలక్ష్మి, సూపర్వైజర్స్, సరాయివలస సర్పంచ్, హెచ్ఎం తోపాటు ఉపాధ్యాయులు మరియు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాచిపెంట మండలంలోని పెద్దగడ్డ రిజర్వాయర్ గిరిజన మత్స్యకారులకు పెద్ద పేట





పాచిపెంట : మన్యం జిల్లా.. పాచిపెంట మండలంలోని పెద్ద గడ్డ రిజర్వాయర్‌లో గిరిజన మత్సకారుల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళా శిశు సంక్షేమం మరియు గిరిజన శాఖా మంత్రివర్యులు శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి గారు చేపపిల్లల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 3 లక్షల చేపపిల్లలను జలాశయంలోకి విడిచిపెట్టిన మంత్రి సంధ్యారాణి గారు. ఈ కార్యక్రమానికి స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, గిరిజన మత్స్యకారులు హాజరయ్యారు.గిరిజన మత్స్యకార కుటుంబాల ఉపాధి అవకాశాలను పెంచడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, అలాగే మత్స్య పరిశ్రమ అభివృద్ధికి దోహదం చేయడమే లక్ష్యంగా నిర్వహించబడిందని మంత్రి సంధ్యారాణి తెలిపారు. రిజర్వాయర్‌లో చేపల పెంపకం వల్ల మత్స్యకారులకు అధిక ఆదాయం లభించడమే కాకుండా, స్థానిక ఆర్థిక వ్యవస్థలో సానుకూల ప్రభావం పడుతుందని మంత్రి సంధ్యారాణి తెలియజేశారు.గిరిజన మత్సకారుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, వారు ఆర్థికంగా బలపడేందుకు మత్స్య పరిశ్రమకు సంబంధించిన పథకాలు అమలు చేయబడుతున్నాయని తెలిపారు.

## సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎం ఎస్ ఎన్ ల్యాబ్ పూల్ క్యాంపస్ డ్రైవ్.




విజయనగరం( : సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఎం ఎస్ ఎన్ ల్యాబ్ వారిచే తేది 09/01/2025 న పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించబడినది. బి ఎస్ సి కెమిస్ట్రీ విద్యార్థులు హాజరు అయ్యారు. వీరికి రిటన్ టెస్ట్, టెక్నికల్ రౌండ్ మరియు ఇంటర్వ్యూ నిర్వహించి 13మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. వీరికి 2.10లక్ష ల ప్యాకేజీ తో అప్రెంటిస్ ట్రైనీ పొజిషన్ తో అవకాశాలు అందజేశారు . ఈ ఎంపిక ప్రక్రియను ఎం ఎస్ ఎన్ మానవ వనరుల శాఖ అధిపతి శ్రీ. జి. సీతారాం మరియు శ్రీమతి. కె. లలిత నిర్వహించారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి అని దానికి వారు ఎల్లప్పుడూ తయారు అయ్యి ఉండాలని విద్యార్థులకు తెలియజేసారు. ఎం ఎస్ ఎన్ ల్యాబ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. సత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి మాట్లాడుతూ విద్యార్థులకు మరిన్ని అవకాసాలను కల్పిస్తామని విద్యార్థులు నైపుణ్యాలను పెంచుకొని సిద్దంగా వుండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ సూరపు నాయుడు మరియు ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ లెఫ్టెన్నెట్ ఎం. ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.

## సీతంలో " పరిశోధనా పత్రాలు రచన, అవగాహన మరియు వివిధ పరిశీలనలు అనే అంశంపై" సెమినార్







విజయనగరం: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో " పరిశోధనా పత్రాలు రచన, అవగాహన మరియు వివిధ పరిశీలనలు అనే అంశంపై" సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్.ఎస్.హెచ్. రీసెర్చ్ అకాడమీ, పుదుచ్చేరికి చెందిన టి. రాజ సంతోష్ కుమార్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " పరిశోధన పత్రాలు ఎలా రాయాలో మరియు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరియు పేపర్ పబ్లికేషన్స్ ఎలా చేయాలి, పరిశోధన పత్రం మొక్క కీలక పరిశీలనలు మరియు ప్రధాన అంశాలు గురించి వివిధ మెలుకువలను గురించి అధ్యాపకులందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ , మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రాము మూర్తి, డీన్ అకడమిక్స్ డాక్టర్. వై.నరేంద్ర కుమార్, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## రూ 10 లక్షలు సిఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారు అప్పలనాయుడుకు అందించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం: : వైద్య ఖర్చుల నిమిత్తం రూ 10 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విజయనగరంలోని క్యాంపు కార్యాల యంలో కాలేయ వ్యాధిగ్రస్తుడైన పడాల అప్పల నాయుడుకు అందించారు. బొండపల్లి మండలం దేవపల్లి గ్రామానికి చెందిన అప్పలనాయుడు గత కొంతకాలంగా కాలేయ సంబంధ వ్యాధితో బాధపడుతూ విశాఖలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పడాల అప్పలనాయుడుకు కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేయాలని వైద్యులు సూచించారు. బాధితుడు మంత్రి సిపార్సుతో రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ౹౹ 10 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదల చేయటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన రూ౹౹ 10 లక్షలు చెక్కును మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శుక్రవారం అప్పలనాయుడు కు అందించారు. సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారు పడాల అప్పల నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మంత్రి శ్రీనివాస్ ఈ సందర్భంగా తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పడాల అరుణ, చప్పా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలను శక్తిమంతులుగా చేయాలి

### ఫీల్డ్ కోఆర్డినేటర్ బిడ్డిక సుగ్రీవులు



జియ్యమ్మ వలస ): జాతీయ బాలికల దినోత్సవం ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో టీ. కే . జమ్ము, అర్నాడ, ఎగులవాడ, దండుసూర గూడ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా టీ. కే. జమ్ము ఫీల్డ్ కో-ఆర్డినేటర్ బిడ్డిక సుగ్రీవులు మాట్లాడుతూ ఆడపిల్ల అని తెలిస్తే చాలు తల్లిదండ్రులు నెత్తి మీద కుంపటి పడినట్లు భావిస్తున్నారు.ఆ ధోరణి మారాలన్నారు. ఆడపిల్ల పుట్టక ముందు గర్భంలోనే భ్రూణ హత్యలు, పుట్టిన తర్వాత లింగ వివక్షత చూపుతూ అడుగడునా ఆంక్షలు విధిస్తున్నారు. ఫలితంగా స్త్రీ పురుష జనగణన లెక్కల్లో అనూహ్య తేడా కన్పిస్తుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకు దూరం చేస్తూ ఆ అతిచిన్న వయసులోనే బాల్య వివాహాలు చేస్తున్న పరిస్థితి అన్నారు దీనివల్ల సమాజ ప్రగతి తిరోగమిస్తుంది. నేటికీ ఆడపిల్లలు ఆరోగ్య సమస్యలు, పోషకాహార లోపం, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. 2008 సంవత్సరం నుండి ప్రతీ ఏటా జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడవో అని, నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్ పేరుతో కార్యక్రమం రూపొందించిదన్నారు. బాలికల విద్య, ఆరోగ్యం, హక్కులు, బాల్య వివాహాలు నియంత్రణ, అక్రమ రవాణా వంటి విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్రృమంలో విద్యా వాలంటీర్ ఏ. ఐశ్వర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్య అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్. వై.పూజిత.



జియ్యమ్మవలస/ : జియ్యమ్మవలస మండల ఆయుర్వేద మెడికల్ అధికారిగా శుక్రవారం ఆయుర్వేద మెడికల్ హాస్పటల్లో డాక్టర్ వై.పూజిత వైద్య అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు.మండల ఆయుర్వేద వైద్యాధికారిగా విధులు నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. . అలాగే మండలంలోని 31 పంచాయతీ పరిధిలో ఆయుర్వేద వైద్య సేవలు పూర్తిస్థాయిలో సేవలు అందిస్తానని ఆమె తెలిపారు.

## కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌస్ అరెస్టు





శేరిలింగంపల్లి :హౌసింగ్ స్థలాల వేలంపై నిరసనలు ప్రకటించిన క్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు. ఇళ్ల స్థలాల వేలంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపిన ఎమ్మెల్యేను గృహ నిర్బంధం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని మరబోయిన రవి యాదవ్ పేర్కొన్నారు.ప్రజల సమస్యలపై గొంతెత్తిన ప్రతి ఒక్కరిని అణచివేసే ప్రయత్నం చేయడం రాజ్యాంగానికి వ్యతిరేకం. ఇది ప్రజాస్వామ్య హక్కులపై కొట్టిన దెబ్బ.పోలీసుల మోహరింపు చేసి ఎమ్మెల్యేను నిర్బంధించడం సరికాదు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది అధికార దుర్వినియోగానికి నిదర్శనం అన్నారు.మేము బీఆర్ఎస్ పార్టీ నేతలుగా ఇలా ప్రజల హక్కులను అణగదొక్కే చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజల కోసం పోరాడే ప్రతి ఒక్కరికి మద్దతుగా నిలబడతాం అని కొనియాడారు.

## అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు వ్యాపార సంస్థలపై తనిఖీలు





విజయనగరం : శుక్రవారం లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శ్రీ యం. దామోదర నాయుడు విజయనగరం పట్టణంలో వివిధ ప్రాంతాల్లో పలు రకాల వ్యాపార సంస్థలపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, ఈ తనిఖీల్లో తూనిక యంత్రమునకు సీళ్లు లేకపోవుట, అదేవిధంగా దుకాణాల్లో ప్యాకింగ్ చేయబడి విక్రయానికి సిద్ధంగా ఉంచిన ప్యాకేజిలపై తయారీ కంపెనీ చిరునామా, తేదీ, గరిష్ట అమ్మకపు ధర మరియు ఇతర వివరాలు ఉన్నవో, లేవో పరిశీలించి మొత్తం 8 మందిపై కేసులు నమోదు చేశారు. ఆ తరువాయి వి. టి అగ్రహారం నందు గల 4 అంగన్వాడీ సెంటర్లు మరియు నగర పాలక సంస్థ పాఠశాలలో పిల్లలకు ఇచ్చే కోడి గుడ్లు, బాలామృతం, వేరుశెనగ చిక్కీ, పాల ప్యాకెట్లు, ఆయిల్ ప్యాకెజీలు తూకములు వేసి బరువు సక్రమంగా ఉన్నట్లు మరియు ప్యాకేజీ లపై అన్ని వివరములు ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా వ్యాపారస్థులు ఎవరైనా వినియోగదారులను ఉద్దేశపూర్వకంగా మోసగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వినియోగదారులు ఎవరైనా తూకంలో గానీ, కొలతలో గానీ లేదా ప్యాకెజీ లపై ముద్రించిన ధర కంటే అధికంగా విక్రయించినట్లు గుర్తిస్తే తమ శాఖకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఈ తనిఖీల్లో టెక్నికల్ అసిస్టెంట్ సత్యనారాయణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మెరిసిన సాయి గౌతమి విద్యార్థులు

### ఆల్ ఇండియా ర్యాంక్స్ తో అదరగొట్టారు



గజపతినగరం: స్థానిక సాయి గౌతమి హైస్కూల్ విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంక్స్ తో తమ సత్తా చాటారు. గత నెల 13న యూనిఫైడ్ కౌన్సిల్ నిర్వహించిన నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలలో ఆల్ ఇండియా, రాష్ట్ర స్థాయి ర్యాంకులతో అదరగొట్టారు. ఆల్ ఇండియా స్థాయిలో వందలోపు ర్యాంకులు ముగ్గురు, వంద నుంచి 500 మధ్య ర్యాంకులు ముగ్గురు, 500 నుంచి 1000 ర్యాంకులు నలుగురు, 1000 నుంచి 2000 ర్యాంకులు 12 మంది, 2000 నుంచి 3000 లోపు పదిమంది, 3000 నుంచి 5000 లో ర్యాంకులు 26 మంది సాధించినట్లు కరస్పాండెంట్ ఎస్.ఎస్ నాయుడు శుక్రవారం తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో వందలోపు నలుగురు, 500 నుంచి 1000 మధ్య 47 మంది, 1000 నుంచి 2000 మధ్య 50 మంది, 2000 నుంచి 3000 మధ్య ఇద్దరు ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎస్.ఎస్ నాయుడు ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## సాగు చేస్తున్న దళితులు కు పట్టాలివ్వాలి

- దళితులు పై దౌర్జన్యం చేయిస్తున్న సుతాపల్లి రాము పై ఎస్ .సి,ఎస్.టి,అట్రాసిటీ యాక్ట్ కేసులు నమోదు చేయాలి.



సాలూరు నియోజకవర్గం ): మన్యం జిల్లా..దళితులు సాగు చేస్తున్న భూములు వద్ద నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాలూరు మండలం కరాసవలస పరిధిలో గుర్రప్ప వలస రెవెన్యూలో 5 ఎకరాలు సాగు చేస్తున్న దళితులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని పేదల మధ్య తగాదాలు సృష్టిస్తున్న పెత్తందారులు సుతాపల్లి రామపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు సాలూరు మండలంలో గుర్రపువలస రెవెన్యూలో దళితులు గత 50 సంవత్సరముల నుండి 5 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నారని దానిపై సాలూరు పట్టణం కు చెందిన పెత్తందారులైన సుతాపల్లి రాము గారి కన్ను పడిందని దళితుల్ని దౌర్జన్యంగా తగిలేసి ప్రోక్లైన్ పెట్టి చదును చేయడానికి ప్రయత్నించేస్తే దళితుల అడ్డుకున్నారని కలెక్టర్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరముల నుండి సాగు చేస్తున్న దళితులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని దళితుల గిరిజనుల మధ్య తగాదాలు సృష్టిస్తూ దళితులు దీర్ఘకాలం సాగులో ఉన్న భూమి పైకి గుర్రపువలస గిరిజనులను అక్రమంగా పంపిస్తున్న సుతాపల్లి రాముపై ఎస్టీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని కోరారు సుతాపల్లి రాము గారికి ఎటువంటి హక్కులు లేకపోయినా ఆ భూమిని కాజేయడానికి చూడడం మంచి పద్ధతి కాదని అది మార్చుకోవాలని లేకపోతే రానున్న కాలంలో పెద్ద ఎత్తున దళితులు , గిరిజనులు ను కదిలించిఆందోళన చేస్తామని హెచ్చరించారు దళితులు గిరిజనులు భూములను గడ్డ పోరంబోకు భూములను అన్యాక్రాంతం చేసి దర్జాగా అనుభవిస్తున్నాడు ఆక్రమణ చేసిన భూములు పైన సమగ్రమైన దర్యాప్తు చేసి చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో చలంబార్కి సింహాచలం , తులసమ్మ రామజన్ని సన్యాసి అడ్డకట్ల కమలాకర్ రావు చింతాడ నవీను పాల్గొన్నారు

## శాంతినివాస్ లో స్నాక్స్ , ఐటమ్స్ పంపిణీ



గజపతినగరం ):బొండపల్లి మండలంలోని గొట్లాం గ్రామ సమీపానగల శాంతీనివాస్ అనాదాశ్రమం లో శుక్రవారం సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్నాక్స్ ఐటమ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది .ఫౌండేషన్ సభ్యుడు గేదెల సూర్య భాస్కరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు సాయి కుమార్,సాయి రేవంత్ మాట్లాడుతూ సభ్యుడు,మిత్రుడు సూర్యభాస్కర్ ఫౌండేషన్ కు చేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు . సూర్య భాస్కర్ సేవ కార్యక్రమాలు అనగానే ముందు వరుస లో ఉండేవాడని ఆయన లేకపోవడం బాధాకరం అని ఫౌండేషన్కు తీరని లోటు అని సాయికుమార్ సాయి రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు బి.రమ్య, సభ్యులు మూర్తి పాల్గొన్నారు.



